శ్రీ రమణ జ్యోతి | **Sri Ramana Jyothi**

సెప్టెంబర్ 2022 | September 2022

ఈ సంచికలో ... | IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| **1.** | **డా॥ కే.యస్. గారి 98వ ప్రవచనం** | డా॥ వి. రామదాస్ మూర్తి | 3 |
| **2.** | **హృదయ గుహా మధ్యమందు....** | దోనెపూడి వెంకయ్య | 14 |
| **3.** | **శ్రీదేవీ కాలోత్తర జ్ఞానాచార విభాగము** | తాడిమేటి సత్యనారాయణ | 18 |
| **4.** | **శ్రీ భగవాన్ రమణ మహర్షి భక్తాగ్రేసరులు** | మల్లాది ఫణిమాల | 25 |
| 5. | Fear of Death | Dr K Subrahmanian | 30 |
| 6. | Ashtavakra Gita - 4 | V Krithivasan | 35 |
| 7. | Mani Anna Will Live in Our Hearts Forever | Manaswini Sridhar | 38 |
| 8. | The Role of a Guru in Our Life | Sneha Choudhury | 44 |


**Events in Sri Ramana Kendram in September 2022**

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
3. 20th - Punarvasu Satsang - 6.30 - 7.30 p.m.
4. 1st September - Bhagavan's Advent Day - The same will be celebrated in the Kendram on 4th Septemer from 9.00 am to 12 noon

(పాఠకులు దయచేసి తమ ఫోన్ నంబరు,e- మెయిల్ అడ్రెస్, శ్రీ రమణకేంద్రం ఆఫీసుకు వెంటనే ఫోన్ చేయగలరు)

(Readers are requested to kindly intimate the Sri Ramana Kendram Office, their Phone Number and e-mail address)

© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.

**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**

**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# గాంధీజీ గొప్పదనం

డా॥ కే.యస్. గారి 98వ ప్రవచనం

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

మనం అక్టోబర్ 2వ తేదీన గాంధీజీ జయంతిని జరుపు కొంటాము. ఈ ప్రపంచంలో అవతరించిన అతి గొప్ప వ్యక్తులలో ఆయన ఒకరు. రాబోయే తరాలు అంతటి గొప్ప మనిషి ఈ భూమి మీద జన్మించి తిరుగాడాడంటే నమ్మరు. ఆ మహా పురుషునితో, దగ్గరగా వుండి అప్పటి సంఘటనలకు సాక్షులైన కారణంగా ఆయన అసాధారణమైన వ్యక్తి అని నిజంగా మెచ్చు కోలేము. ఆయన మన దేశానికి, ఈ ప్రపంచానికి చేసిన అద్భుత మైన సేవలు మాటలలో వర్ణింపరానివి.

గాంధీజీ, రమణ మహర్షుల పట్ల అమితమైన ఆరాధనా భావాలను కలిగిన సరోజినీ నాయుడు "ఈ శతాబ్దిలో తమ తమ రంగాలలో చాలా గొప్పవారని చెప్పుకోదగిన ఇద్దరు వ్యక్తులు జన్మించారు. ఒకరు తాను విశ్రమించక ఇతరులను కూడ విశ్రమించకుండ చేస్తే, మరొకరు అందరికి మానసిక విశ్రాంతిని పొందే మార్గాన్ని చూపించారు. మొదటివారు గాంధీజీ, రెండవ వారు మహర్షి" అన్నారు.

## దేవుని పనిముట్టు

దేవునిపై అపారమైన నమ్మకాన్ని కలిగిన గాంధీ మహాత్ముడు ఒక గొప్ప కర్మయోగి. మహర్షి గొప్ప జ్ఞాని. గాంధీజీ, భగవంతుని

కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారు అని మహర్షి అనేవారు. గాంధీజీ తనంతట తానుగా ఏ కార్యాన్ని చేయడంలేదని అంటుండే వారు. దేవుడు తనను ఒక పనిముట్టుగా వాడుతున్నాడని గాంధీజీ చెప్పే వారు. దైవిక జీవనానికి అవసరమైనవి, సమస్యలను ఎదుర్కొనేందుకు సూచనలను ఇచ్చేవారు. మహర్షి సమస్యల మూలాలకు వెళ్ళి, ''నీవు ఎవరో తెలుసుకొంటే, సమస్యలేవీ వుండవు'' అనేవారు.

గాంధీజీ సత్యదీక్షాపరుడు, దేవునిపై చెక్కు చెదరని నమ్మకం గలవాడు. ఆయన ఒకసారి ఉపవాస వ్రతం చేస్తున్నప్పుడు, పరీక్షించిన డాక్టరు ''మీరు బలహీనపడుతున్నారు, మూత్రంలో రాళ్ళు వున్నాయని హెచ్చరించారు ''జవాబుగా, అది సరే, కంగారు పడవద్దు, అంతా భగవదేచ్ఛ ప్రకారం జరుగుతుంది'' అన్నారట. ''నేను శాస్త్రీయమైన విషయాన్ని చెప్పాను. మీతో దేవుని సంగతి చెప్పడం లేదు'' అని డాక్టరు చెపితే, దానికి గాంధీజీ ''మీకు దేవునిపై కంటే శాస్త్ర విజ్ఞానం మీద ఎక్కువ నమ్మకం ఉన్నట్లుంది. ఇది దుఃఖించదగిన విషయం. ఏమైనప్పటికీ, జరిగేది జరుగుతుంది. మీరు చింతించకండి'' అని బదులు పలికారట. నిజానికి, ఏమీ జరగ లేదు కూడ. ఇదొక్కటే కాదు. మహాత్ముని జీవితంలో ఇలాంటి సంఘటనలు వందల కొద్ది జరిగాయి. కేవలం మనోధైర్యంతో ఆయన ఉన్నత శిఖరాలకు చేరిన సాధారణ వ్యక్తి.

గాంధీజీకి నలభై ఏళ్ళ వయసప్పుడు, భగవంతునిపై ఆయన అఖండ నమ్మకాన్ని సూచించే మరొక సంఘటన జరిగింది. ప్రతిదీ దైవ నిర్ణయం వల్లనే జరుగుతుందని గాఢంగా నమ్మే గాంధీజీ, దేవుని మీదనే భారాన్ని ఉంచి, తాను అంతకు ముందు తీసుకున్న జీవితబీమా పత్రాన్ని వాపసు ఇచ్చేశారు. ''నేను దేవుడిని నమ్ముతాను. నా తరువాత ఆయనే నా కుటుంబ బాధ్యత తీసుకుంటాడు'' అన్నాడు. ఆ రోజుల్లో ఇన్స్యూరెన్స్ పాలసీ నిర్ణయించిన ప్రీమియంను కట్టకపోతే, పాలసీలో పేర్కొన్న ధనం ఇవ్వబడదు. తాను యింకా క్రమంగా పాలసీకై కట్టాల్సిన రుసుము కడుతూ పోతే, తనకు భగవంతునిపై నమ్మకం లేదని తెలుస్తుందని అభిప్రాయ పడ్డాడు.

## నమ్రత మంచితనం

గాంధీజీ సుగుణాలలో అతి నమ్రత మరొకటి. ''నన్ను నేను ఏమీ కాను అని అనుకున్నప్పుడే నేను అనుకున్నది చేయగలను'' అనే వారు. అటువంటి భావంతోనే ఆయన అద్భుతమైన కార్యాలు చేయగలిగారు. అలాంటి ధోరణి అవలంబించినప్పుడే, ఒక ఉన్నత శక్తి మనల్ని ఉపయోగిస్తోందన్న నమ్మకం కలుగుతుంది. నమ్రతను గురించి మాట్లాడుతూ ''నమ్రతతో ఉన్న కొద్దీ, మనం మరింత మంచి వాళ్ళమౌతాం'' అన్నారు.

ఏ ఆస్తులు, సంపదా నాకు చెందినవి వుండకూడదు అని తరచు చెప్పేవారు. దానిని తమ జీవితంలో అక్షరాలా అమలు

చేశారు. భగవాన్ లాగా అతి కొద్ది వస్తువులు మాత్రమే ఆయనకు వుండేవి. 1948లో గాంధీజీ మరణించినప్పుడు, న్యూయార్క్ టైమ్స్ పత్రిక తమ సంపాదకీయంలో ''ఈ శతాబ్దపు అతి గొప్ప వ్యక్తి తుపాకీతో కాల్చబడ్డాడు. మరొక విపరీత పరిణామం ఏమంటే, రూపొందిన అహింసావాది హత్య చేయబడ్డాడు'' అని వ్యాఖ్యానించింది.

ప్రపంచంలోని రాజకీయవేత్తలందరూ, ఒక విషయాన్ని గమనించాలి. ఆయన మృతి చెందినప్పుడు అతని ఆస్తి సుమారు ఐదు డాలర్ల విలువ చేసేది మాత్రమే! ఇతరులందరూ సంపదను సమకూర్చుకోవాలని ఆరాటపడుతున్న నేపథ్యంలో ఈ శతాబ్ది యొక్క అతి గొప్ప వ్యక్తి ఆస్తి విలువ ఒక ఐదు డాలర్లు మాత్రమే నన్నది అతి మెచ్చుకోదగిన విషయం. ఒక కొయ్య ప్లేటు, ఒక జేబు గడియారం, జత చెప్పులు, చెడు మాట్లాడకు, చెడు చూడకు, చెడు వినకు అని ఉద్బోధించే మూడు కొతుల బొమ్మలు.

''ఈశావాస్యమిదం సర్వమ్ యత్కించ జగత్యామ్ జగత్
తేన తత్యే కేవ భుంజతా మా గ్రధః కశవిద్ధనం.

అతి చిన్న అణువును కూడ భగవంతుడు కప్పి వున్నాడు. దేవుడు అంతటా ఉన్నాడన్న నమ్మకం కలిగిన క్షణంలో ఏదీ నీది కాదు, ఏదీ నాది కాదు. ఈ ప్రపంచం ఈశ్వరునితో నిండి వున్నది. అలాంటి ప్రతి అణువును, అన్నీ త్యజించిన వారు మాత్రమే అనుభవించగలరు. వస్తువుల కోసం వెంటబడే వాళ్ళకు ఆ సుఖం

తెలియదు. అందరూ ఈ విషయాన్ని గురించి మాట్లాడినప్పటికీ, గాంధీజీ దానిని స్వయాన ఆచరించేవారు.

## స్వాతంత్ర్యంపై గట్టి నమ్మకం

బ్రిటిష్ ప్రభుత్వం గాంధీజీని మార్చాలని ఎంతో ప్రయత్నించారు కాని ఆయన నమ్మకం మరీ బలవంతమైనది కావడంతో తట్టుకోగలిగారు. ఆయన గొప్ప వ్యక్తిత్వ ప్రభావంతో జనం ఆయన బాటలో నడిచారు. మనకు స్వాతంత్ర్యము లభిస్తుందని ఏ కొందరో నమ్మగలిగారు గాని గాంధీజీ మాత్రం మనకు ఎప్పుడో ఎలాగో ఒకసారి వస్తుందని గట్టి నమ్మకం ఉండిన వారు, మనకది లభించింది. గాంధీజీ దాని కోసం అనుసరించిన మార్గం ప్రజల్లో ఆయన నమ్మకం, సాదాసీదా వ్యవహారం, దేవునిపై నమ్మకం, మార్గం మంచిదైతే, ఫలితాలు తప్పక మంచివే అవుతాయని ఆయన విశ్వాసం. జయాపజయాల గురించి బాధ పడేవారు కాదు, వాటిపై మనకు ఏ అధికారం లేదని ఆయనకు తెలుసు. ఏమి జరిగినా అది భగవదేచ్ఛ అని అనేవారు.

గాంధీజీ నమ్మకాలతో మనం ఏకీభవించినా, లేకపోయినా, ఆ గాఢ విశ్వాసాలను మాత్రం మనం మెచ్చుకోవలసిందే. ఉదాహరణకు, ఖచ్చితంగా బ్రహ్మచర్యాన్ని పాటించి ఆవు పాలను కూడ త్రాగరాదనేవారు. ఆవుపాలు ఒక రకమైన ఉత్తేజాన్ని ఉద్రేకాన్ని కలిగిస్తాయని, ఆయన మేకపాలను మాత్రమే త్రాగే వారు. తాను పాటించే ప్రతి విషయానికి ఆయనకు గట్టి కారణాలు వుండేవి.

అదే మహర్షి అయితే ఫలానది చేయమని దేనిని సూచించే వాడు, సలహా ఇచ్చేవాడు మాత్రమే. కొన్ని విషయాలలో మాత్రం అలా వుండాలని గట్టిగా చెప్పేవారు. మాంసాహారం సాధనకు దోహదపడదా అని అడిగినప్పుడు మాత్రం శాకాహారం సహాయ పడుతుందని చెప్పేవారు. గ్రుడ్లను తినవచ్చునా అని ప్రశ్నించి నప్పుడు మహర్షి "అంతకంటే మెరుగైన దాని కోసం దానిని వదులు కోలేరా?" అని ప్రశ్నించేవారు. మిగతా అన్ని యితర విషయాల గురించి అందరికి స్వేచ్ఛ ఇచ్చేవారు.

గాంధీజీ జీవితం సేవకు అర్పించబడినది. శరీరం, మనసును ప్రయత్నంతో అదుపు వుంచబడింది. దానికి ప్రత్యేక శ్రమ, ప్రయత్నంతో చేసేవారని చెప్పవచ్చు. పూర్తి సాదాసీదాగా, ఏ రహస్యమూ లేనటువంటి జీవితాన్ని గడిపారు. సత్యాన్వేషణ గురించి తాము చేస్తూ వచ్చిన ప్రయోగాలను అరమరిక లేకుండ చెబుతుండే వారు. ఆయనకు సత్యమే దేవుడు.

మహాత్ముడు, మహర్షి ఇద్దరికీ ప్రజల పట్ల అవిరళమైన శ్రద్ధ, సానుభూతి. వారి మానవీయత, శాంతి, సమాధానం కోసం ప్రజలు వారిని ఆశ్రయించేవారు. ఆ ఇద్దరు గొప్ప వ్యక్తులను గమనిస్తే వారిలో అసాధారణత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది, కాని అది వారి అతి సాధారణ జీవనశైలి నుండి ఉద్భవించిందని చెప్పవచ్చు. ఏదో గొప్పలకు పోవడం, లేనిది నటించడం ఇలాంటివి వారిద్దరిలో అగుపడవు. గొప్ప వాళ్ళన్న అభిప్రాయాన్ని ఉద్దేశింప జేయాలని

ఇద్దరికి అసలు లేదు. సులభంగా ఇతరులకు అందుబాటులో ఎప్పుడూ వుండేవారు.

## తక్షణ ప్రత్యుత్తరం

గాంధీజీ యొక్క పనితీరు ఒక నియమిత పద్ధతిలో వుండేది. ఉదయం మూడు గంటలకు మేల్కొన్న వ్యక్తి రాత్రి 9 గంటల వరకు పనిలో సాగేది. వారాంతమని, సెలవు అని ఉండేది కాదు. గుంటూరు నుండి కాబోలు ఒక పదేళ్ళ అమ్మాయి గాంధీని మెచ్చుకుంటూ దాదాపు ప్రతి వారమూ ఉత్తరం వ్రాస్తుండేది. ఆయన ఎప్పుడు తప్పకుండ ఒకటి రెండు రోజుల్లో జవాబు వ్రాసేవాడు. ఆ అమ్మాయి ఒకసారి తన స్నేహితురాలు గాంధీకి ఏ పనీ లేదు గనుక, అలా జవాబిస్తున్నారని అన్నదని రాస్తే, ఆయన జవాబులో ఆ స్నేహితురాలికి ప్రేమించడమంటే తెలియదు గనుక అలా భావిస్తోందని వ్రాశారట.

తమకు వచ్చిన ఉత్తరాలకు తామే స్వయంగా జవాబు వ్రాయాలన్న గొప్ప విషయాన్ని గాంధీజీ పెట్టుకున్నారు. డబ్బు వృథా చేసే అలవాటు లేదు గనుక జవాబులన్నీ పోస్ట్ కార్డుల మీదే జరిగేవి. స్వదస్తూరీతో వ్రాయడం మానుకొమ్మన్న సలహా యిచ్చినప్పుడు, "వారు నాకు జాబు వ్రాశారు గనుక నా నుండి జవాబు నేనే వ్రాస్తానని ఎదురుచూస్తారు" అని చెప్పేవారు. టైపు చేయించడం ఆయనకు యిష్టముండేది కాదు. బోలెడు ఉత్తరాలకు జవాబు వ్రాయాల్సి వచ్చినప్పుడు, ఈ శతాబ్ది అతి తీరికలేని వ్యక్తి

తమ ఎడమ చేతితో వ్రాయడం నేర్చుకున్నాడు, అంతేగాని చివరి వరకు జవాబులు వ్రాయడం మానుకోలేదు. ప్రజలంటే అంత అభిమానం.

భగవాన్‌కు కూడ భక్తులంటే ఎనలేని అభిమానం. స్కందాశ్రమంలో వుంటున్నప్పుడు, ప్రతిరోజూ ఒక వృద్ధ వనిత ఆయన దర్శనం చేసుకునేది. ఒక వారం రోజులుగా ఆమె రావడం లేదని భగవాన్ గమనించారు. అందుకే, ఎవరినో సంగతి తెలుసుకు రమ్మని పంపారు. ఆవిడ ఆరోగ్యం బాగాలేదని తెలిపింది. తన వయసు పెద్ద దైనందువల్ల కొండ ఎక్కి రాలేక పోతున్నానని, రోజు ప్రొద్దుట భగవాన్ స్కందాశ్రమం బయట నిలబడితే తాను దర్శనం చేసుకుంటానని కబురుపెట్టింది. అలాగే భగవాను బయట రోజూ పది నిమిషాలు పళ్ళు తోముకొంటూ నిలబడేవారు. కొండ క్రింద నుండి ఆమె దర్శనం చేసుకునేది. అలాగ ఎన్నో ఏళ్ళు జరిగాయి. భగవాన్ మాత్రం తాము అలాగ బయట ఎందుకు ఉంటున్నారో ఆవిడ మరణం తరువాతగాని చెప్పలేదు.

## హాస్యం పాలు

ప్రజల పట్ల అభిమానం భగవాన్, గాంధీజీ యిద్దరికీ ఎక్కువగా వుండేది. తమ, తమ సౌకర్యాల గురించి ఎప్పుడూ ఆలోచించే వారు కాదు. అందుకే తమ శరీరం, అవసరాల గురించి భగవాన్ ఏనాడూ పట్టించుకోలేదు. కాని ఇతరుల సౌకర్యము, అవసరాల

గురించి మాత్రం ఎంతో శ్రద్ధ చూపేవారు'' అని కావ్యకంఠ అనేవారు.

ఇద్దరూ ఏదో పెద్ద గంభీరంగా వుండేవారు కాదు, ఇద్దరూ హాస్యోక్తులు ఆడేవారు. ఒకప్పుడు గాంధీజీ ''నాకు ఈ రకమైన హాస్య ధోరణి లేకుండ వుండి వుంటే, ఎప్పుడో ఆత్మహత్య చేసుకుని వుండేవాడిని'' అన్నారట. కథలు చెబుతూ భగవాన్ వాటిలో పాత్రలను స్వయంగా నటిస్తూ వుండడం చూడడానికి అమితమైన ఆనందంగా వుండేది అని భక్తులు చెప్పేవారు.

## అపారమైన గౌరవం

గాంధీజీ మరణం తరువాత పదేళ్ళకు, సెప్టెంబర్, 1958లో సముద్ర మార్గంలో ఇంగ్లండ్‌కు వెళ్ళాను. ఆ రోజుల్లో విమాన ప్రయాణం అంత సాధారణం కాదు. బొంబాయి నుండి లండన్ చేరడానికి సుమారు 17 రోజులు పట్టింది. మధ్యలో రేవుల్లో వెళ్ళడంలో జిబ్రాల్టర్ ఒకటి. జిబ్రాల్టర్‌లో 15 గంటలు ఆగిన తరువాత తిరిగి ప్రయాణం ఓడపై భాగంలో నిల్చొనినప్పుడు జిబ్రాల్టర్‌లో ఎక్కిన ఒక ప్రయాణికుడు, నన్ను ''ఇండియా నుండి వస్తున్నారా'' అని అడిగాడు. అవునని అన్నప్పుడు నాకు మన పద్ధతిలో నమస్కరించి, ''మీరు గాంధీగారు పుట్టిన దేశం వారు గనుక మీకు నమస్కరిస్తున్నాను, ప్రపంచ ప్రజలను గురించి ఎంతో అధ్యయనం చేశాను. నేను ఇద్దరు వ్యక్తులను గౌరవిస్తాను. ఒకరు మా దేశస్థుడైన సోక్రటిస్, రెండవవారు మీ దేశపు గాంధీజీ'' అన్నారు.

ఇతర దేశాలను సందర్శించిన మీకూ ఇలాంటి అనుభవమే ఎదురై వుంటుందని అనుకుంటాను. మన దేశంలో ఎందరినో గురించి మనం మాట్లాడుతూ వుండవచ్చు కాని ప్రపంచవ్యాప్తంగా గౌరవింపబడే వ్యక్తి గాంధీజీ. సోక్రటిస్ కూడ ఎన్నో విషయాల్లో గాంధీ వలె అసాధారణమైన వ్యక్తి. ఆయన కూడ తన మనసులోని మాట ఏ భయం లేకుండ ఖచ్చితంగా చెప్పేవాడు. ఏథెన్స్ జనులను ఆయన మాటలు కలవర పెట్టేది. ఆయన సంప్రదాయానికి విరుద్ధమైన వాటిని ప్రవచించడంతో ప్రభుత్వం కూడ చాలా ఇబ్బంది పడింది. చివరకు, ఆయన్ను దేశద్రోహ నేరానికై విచారించిన తరువాత ఆఖరుకు విషం యిచ్చారు.

సోక్రటిస్ మాత్రం తాను ప్రజలకు హెచ్చరిక చేయడానికే అలాగ మాట్లాడానని చెబుతూ వచ్చాడు. కొందరు స్నేహితులు అతడిని మరొక దేశానికి తీసుకు వెళ్తామని అన్నప్పటికీ ఆయన ఒప్పుకోలేదు. "నేను ఈ దేశ పౌరుడిని, చట్టాన్ని పాటించాలి. మరెక్కడికో వెళ్ళిపోయి తప్పించుకోవడం మంచిది కాదు" అన్నారు. అందుకే ఏథెన్స్ నుండి వెళ్ళిపోగలిగిన అవకాశం వుండినప్పటికీ కాదన్నాడు. ఈ సంఘటనను గురించి ప్లాటో కవి చాలా బాగా వర్ణించాడు.

రాజకీయవేత్తలు ఎవరైనా గాంధీజీతో తాము బాగా అలసి పోయి వున్నామని చెప్పుకున్నప్పుడు వారిని "ఆధ్యాత్మిక 'బ్యాటరీ'ని

ఛార్జ్ చేసుకునేందుకు తిరువణ్ణామలై వెళ్ళమ"ని సలహా ఇచ్చేవారు. రాజేంద్ర ప్రసాద్, జమ్నాలాల్ బజాజ్ వంటి నాయకులు రమణాశ్రమంలో ఒక్కొక్కసారి వారం, నెల రోజుల పాటు వుండి వచ్చేవారు. ఆశ్రమంలోని హాలులో మహర్షి సమక్షంలో రాజేంద్ర ప్రసాద్ ధ్యానం చేసేవారు. మాటలేమీ లేకుండ తిరిగి వెళ్ళిపోయే వారు. వార్తావిలేకరి ఒకరు ఈ విషయాన్ని గురించి "ప్రసాద్ మహర్షిని కలిశారు; ఇంటర్వ్యూ మౌనంతో మొదలైంది, మౌనంతో గడిచింది, మౌనంతో ముగిసింది" అని వ్రాశారు.

ఒకసారి, తాము సెలవు తీసుకుంటున్నప్పుడు "మీ నుండి మహాత్మునికి ఏదైనా సందేశం వుందా?" అని రాజేంద్రప్రసాద్ ప్రశ్నిస్తే, "చెప్పడానికి ఏముంది? ఇక్కడ వున్న శక్తియే అక్కడ గాంధీజీని నడిపిస్తోంది అని మహర్షి జవాబిచ్చారు. గాంధీజీ ఏమేమి చేస్తున్నారో చేయదలచుకున్నారో ఎవరైన చెప్పినప్పుడు మహర్షి ఏమీ ప్రశ్నించకుండ మౌనంగా వుండేవారు.

గాంధీజీ హత్య గురించి రేడియో ప్రసారం జరిగినప్పుడు మహర్షి ఊరికే వున్నారు. అంత్యక్రియల సమయంలో ప్రసారం చేస్తున్నప్పుడూ ఏమీ మాట్లాడలేదు. ఎప్పుడైన మహాత్ముని గురించి ఎవరైనా ప్రశ్నిస్తే, "ఆయనలో గొప్ప విషయమేమంటే ఆయన దేవునిని పూర్తిగా శరణుజొచ్చాడని, తనంతట తానేమీ చేయలేదని" మాత్రం వ్యాఖ్యానించేవారు.

* * * *

# హృదయ గుహా మధ్యమందు....

- దోనెపూడి వెంకయ్య

భగవాన్ రమణ మహర్షి తాము వ్రాసిన ‘‘హృదయ కుహర మధ్యే.....’’ శ్లోకాన్ని తెలుగులోకి ఇలా అనువదించారు: ‘‘హృదయ గుహ మధ్యమందు ఏకమైన బ్రహ్మం మాత్రమే, ‘‘నేను, నేను’’ అని ఆత్మ రూపమున భాసిల్లుచున్నది.....’’ ఈ శ్లోకములో, ‘‘హృదయ కుహర మధ్యే’’ ‘‘హృదయ గుహ మధ్య మందు - యిలా మూడు పదాలున్నాయి. అమృతనాథ యతీంద్రులకు జవాబుగా వ్రాసిన పద్యములో ‘‘హృద్గుహల ఎఱుకయై క్రీడించెడి పరమాత్మ’’ అన్నారు భగవాన్. ఇక్కడ కూడ ‘‘హృద్గుహ’’ అనే పదము ఉంది. రమణ సహస్ర నామములలో ‘‘హృద్గుహాశయః’’ అనే నామం ఉంది. ఇంకా పలు చోట్ల భగవాన్ ఇలాగే చెప్పి ఉండవచ్చు.

మొదట ‘‘హృదయము’’ అనే పదము యొక్క అర్థము ఏమిటో చూడవలసి ఉంది. "The heart must be said to be the entire body ourselves and the entire universe conceived as 'I'." ‘‘మనమందరము మరియు ఈ విశ్వము మొత్తము అంతయు కలిసి ‘‘నేను’’ అనే భావనలో హృదయమే’’, అని ‘‘టాక్స్’’ (29)లో భగవాన్ చెప్పారు ఉన్నది నలువది-అనుబంధము లోని 22,23వ గద్యములలో యింకా యిలా చెప్పారు భగవాన్. ‘‘హృదయము చిన్మాత్రముగా

నుండును.... జ్ఞానవేు హృదయము... అది లోపల వైపు యందుండును" అంటే హృదయము స్వయంప్రకాశమైన జ్ఞానము, ఎఱుక, ఆత్మ చైతన్యము - అది దిగువకు, మీదకు, ముందుకు, ప్రక్కలకు నిండియున్న భూమి. (ఛాం.డి. 7-25-1) దానికి పరిధి (circumference) లేదు.

అట్టి హృదయము యొక్క కుహరము, అనగా గుహ అంటే ఏమిటి? 'గుహ' అనగా కొండలో ఉన్న, లేక తొలువబడిన పెద్ద బిలము. విరూపాక్ష గుహ, స్కంద గుహ వలె అన్న మాట. కొండకు ఒక పరిమితి ఉంది. హృదయమునకు పరిమితి లేదు, పరిమితి లేని, పరిధి లేని సర్వవ్యాపకమైన హృదయమునకు కుహరము, గుహ ఎక్కడ ఉంటుంది? పైగా "గుహా మధ్యమందు" అని కూడ చెప్పారు భగవాన్. "గుహా మధ్యము" ఎక్కడ ఉంటుంది?

గురువాచక కోవైలోని 25వ గద్యములో భగవాన్ యిలా చెప్పారు: "లోపల, బయట వ్యాప్తమయి ఉన్న హృదయము జ్ఞానులకు అఖండాకార వృత్తి ద్వారా అనుభవ గోచరమవుతుంది". "The heart that shines pervading within and without.... is experienced by Jnanis through Akhandakara Vrithi" అఖండాకార వృత్తి, సర్వాత్మ భావము, కేవలాహంవృత్తి, ఆత్మాకార వృత్తి - ఈ మాటలన్నీ సమానార్థకములై "అంతా నేనే" అనే భావాన్ని సూచిస్తున్నాయి. "అంతా నేనే" అనే భావన ద్వారా హృదయము అనుభూతమవుతుంది. ఆకాశము వలే, వాయువృత్తి సర్వవ్యాప్తమై ఉన్న జ్ఞానమునకు పరిధియే లేకపోతే, దాని యొక్క గుహ అన్నా

‘‘గుహామధ్యము’’ అన్నా ఒకటే అర్థము. ‘‘అంతా నేనే’’ అన్న వృత్తియే. అది సర్వత్ర ఉంది. సర్వత్ర కేంద్రమే. It is centre everywhere, circumference nowhere. పరిధి లేని హృదయమునకు అంతా కేంద్రమే కనుక బ్రహ్మము ‘‘నేను, నేను’’ అని అంతటా బాసిల్లుతోంది.

ఉదాహరణకు విద్యుత్తు ప్రవహిస్తున్న తీగెలో ఎక్కడయినా కేంద్రమే. ఎక్కడి నుండి అయినా విద్యుత్తును తీసుకోవచ్చు. ఆకాశంలో Etherలో (Electro Magnetic Waves) విద్యుదయస్కాంత తరంగాలు సర్వత్ర వ్యాప్తమై ఉంటాయి. రేడియో కార్యక్రమాలకు గాని, టి.వి. కార్యక్రమాలను గాని మనము ప్రపంచములో ఏ చోటు నుండి అయినా గ్రహించవచ్చు. ఎక్కడయినా కేంద్రమే. అలాగే ‘‘హృదయగుహా మధ్యము’’, ఆ ఆత్మ చైతన్య కేంద్రము ఎక్కడ అయినా ఉండే కేంద్రము కనుక జీవుల హృద్గుహలో కూడ ఉండనే ఉంటుంది. ‘‘ఇందుగలడందు లేడని, సందేహము వలదు చక్రి సర్వోపగతుండెందెందు వెదకి చూచిన అందందే కలడు దానవాగ్రణి వింటే’’ అని ప్రహ్లాదుడు చెప్పగా, ‘‘ఈ స్తంభములో చూపగలవా?’’ అని గద్దించిన తండ్రితో ప్రహ్లాదుడు ‘‘స్తంభాంతరుండై నుండుటకునే సందేహమున్ లేదు’’ అని నిర్భయముగా చెప్పాడు కదా!

కనుక ‘‘హృదయ గుహా మధ్యము’’ ఎక్కడ లేదు? సర్వత్ర ఉంది. సర్వత్ర కేంద్రముగా హృదయములో బ్రహ్మము ‘‘నేను,

నేను'' అంటూ, సముద్ర ఘోష వలె నిరంతరము భాసిల్లుతోంది. మనసులో ఎగసిపడే తలపులనీ ''నేను-నేను''ను అనగా ''అసలు నేను'' ను చేరేందుకు ద్వారములే. ఏ తలపు వచ్చినా, అది ''ఎవరికి?'' అని ప్రశ్నించుకుంటే, ఆ ప్రశ్నకు జవాబుగా, నిత్య సిద్ధముగా ఉండే అసలు నేను ''నేను-నేను'' అంటూ సాక్షాత్కరిస్తుంది. ఎందెందు వెదకి చూచిన అందందే ఉంటుంది. నేనడంగిన చోట, నేను నేననుచు తానుగా తోచును.

**శాంతిం నేతుం మునీంద్రా న్నిజపదశరణా**
**దక్షిణామూర్తి రూపో**
**మౌనం భావం ప్రదిశ్యస్వకమథ జగతశ్చాపి**
**జీవాభిధన్య ।**
**ఉక్త్వా తాదాత్మ్యభావం గురునుతివచసా**
**శంకరాచార్య రూపో**
**ప్యాస్తేశోణాద్రిమూలే గురువరరమణో యః**
**పరస్తం నమామి ॥**

తా: జీవరూపమున నున్న జగత్తుకు తన మౌనమును చూపి తన పాదముల నాశ్రయించిన మునులకు శాంతిని కలిగించుటకు దక్షిణామూర్తి రూపమున నున్నవాడును, గురు స్తోత్రముచే ఐక్యభావమును తెలిపి శంకరాచార్య రూపమున నున్నవాడును, అరుణాచల మూలమున నున్న పరమగురువర్యుడగు రమణుని నమస్కరింతును.

# శ్రీ దేవీ కాలోత్తర జ్ఞానాచారవిచార విభాగము

(గత సంచిక తరువాయి) తాడిమేటి సత్యనారాయణ

## 10వ పద్య తాత్పర్యము

మనస్సు కొంచము కదలి చలించినచో అదియే సంసార మగుచున్నది. కొంచెమైననూ చలించక నిశ్చలముగనున్నచో అదియే ముక్తి యగును. ఇదే సర్వనిశ్చయ నిశ్చయము, కాదనలేని సత్యము అగును. అందుచే సూక్ష్మబుద్ధిగల వివేకి, మనస్సును ఎప్పుడును పర(మ) వస్తువును ఆశ్రయించిన శ్రేష్ఠమైన ప్రజ్ఞతో, బాగా ధృఢపరచి, జారకుండునట్లు దానిని స్థిరపరచవలెనని గ్రహింపుము.

## వ్యాఖ్య

మనస్సు చలనరహితముగా నున్నప్పుడు పూర్ణ స్వరూపములో మునిగి పోవుచున్నది. దానినుండి బయటకి వచ్చునప్పుడు చలించు చున్నది. గాలి ఆకాశమున చలించక వుండినచో, తాను వేరొక వస్తువుగా తోచక ఆకాశముగనే వుండును. దానిని వదలి చలింప నారంభించినచో, తానొక వేరు వస్తువుగా గాలిగా రూపొందుచున్నది.

“నిలిచినచో ఆకాశము, చలించినచో గాలి” అన్నట్లు మనస్సు చలించిన సంసారము, చలన రహితమైనచో ముక్తి అన్నది ఎవరును కాదనలేని సత్యమని చెప్పుచున్నారు.

సంసారమంటే ఎక్కడో ఒక కోటగాని, ప్రాకారముగాని కాదు, మనసు మాత్రమే. అది తనకు తానే బంధము నేర్పరచుకొని, దానిలో చిక్కుకొని కష్టపడుచున్నది. అందువల్ల సంసారమనునది

మనస్సే. ఇటువంటి మనస్సును చలించకుండా చేయవలెనంటె, బుద్ధిమంతుడు చేయవలసినది ఒక్కటే. మనస్సును సదా నిర్విషయమైన పరవస్తువు యొక్క ప్రజ్ఞలో నుంచవలెను. ఇదే శ్రేష్ఠమైన మార్గము. నీవు ఏకాంతముగా నున్నను, నీ మనస్సు చలించిన యెడల నీవు సంసారివే. కేవలము "ఉన్నాను" అన్న స్ఫూర్తితో నుండుటయే ముక్తి. ఇదియే రీతి, చట్టము. దీని నెవరునూ మార్చలేరు. దీనినే "సర్వ నిశ్చయము" అని తెలుపు చున్నారు. ఈ నిజస్థితిని పొందుటకు దేహబలమే అవసరము లేదు, బుద్ధి బలముగల ధీమంతుడే అవసరము.

## 11వ పద్య తాత్పర్యము

అజ్ఞానముచే అనేకములుగా కన్పించు ఈ సకలములు అణగి (తప్పుకొని ఒదిగి), కేవలము తాను మాత్రము ప్రత్యేకమై శేషమై నిలచియుండు ఆ ఏకాంత చిదాకాశములో పొందు సుఖమే అన్ని ఆనందములలోను, మిక్కిలి శ్రేష్ఠమైనది, నాశము లేనిది, అనంత మైనది. అక్కడ ఎటువంటి విధములైన ధ్యానము, నిదిధ్యాసనము మొదలైన కర్మలు కొంచెమైనను లేవు. అట్టి పరవస్తువులో పరవిద్యను అభ్యసించి నిష్ణాతుడైన వివేకి ఎవడు, ఆ పరమ సుఖమున తేలి రమింపకుండును? నీవే చెప్పుము!

## వ్యాఖ్య

ఏకాంత మనునది అన్యమనునది లేక తాను మాత్రము ఉండుట. అక్కడ పొందునట్టి సుఖము, సుఖస్వరూపమైన తనను

తెలిసికొని సుఖించుటయే. ఆ ఆనందమును మరే విధమైన ఆనందముతోను పోల్చలేము. యథార్థముగ అక్కడ ఏ వస్తువును లేదు. ఎనలేని ఆ ఆనందము అనంతమైనది. అనంతమైనది కాబట్టే నాశము లేనిది. ఇంతటి శ్రేష్ఠమైన మహానందము, పొందుటకు ఏ కర్మలు చేసిననూ దొరకునా? దొరకదు. అక్కడ ఎటువంటి కర్మలు లేవు. ఎందుకనగా, చేయు కర్మమే దానిని పొంది సుఖించుటకు అడ్డముగా నున్నది. కనుక కర్మలు కొంచెమైననూ లేవు అని చెప్పబడినది.

ఎటువంటి కర్మలు చేయకయే అతి శ్రేష్ఠమైన సుఖము ఆ పరవస్తువులో దొరకునపుడు, బాగా అభ్యసించి నిష్ణాతుడైన వివేకి ఆ సుఖమును అనుభవించక వదిలిపెట్టునా? దీనిని చెప్పుటకు బాగ లోతుగ ఆలోచించవలసిన అవసరము కూడా లేదు కదా! నీవే చెప్పుము అని ఈశ్వరుడు పార్వతితో అనుచున్నారు.

**12వ పద్య తాత్పర్యము**

సకల విషయములను తెలుసుకొనుచున్న విషయజ్ఞానము పోయి, అంతటా వ్యాపించియున్న, రూపము లేనిదైన, నిర్విషయ జ్ఞానమును పొందిన శ్రేష్ఠుడు, మోక్షము పొందవలెననెడు కోరిక, ఇష్టము లేనివాడైననూ, ఆ ధీరుడగు జ్ఞాని, నాశరహితమైన మోక్ష గృహమును తప్పక తానంతట తానే పొందగలడు.

వ్యాఖ్య: విషయ జ్ఞానము నశించిన తప్ప నిర్విషయ జ్ఞాన ముదయించదు. సాధకుడు నిర్విషయ జ్ఞానమును పొందినపుడు,

తనకు మోక్షము కావలెనని ముందే సంకల్పించిన కోరిక రాలిపోవు చున్నది. శ్రీ భగవాన్ "ఉన్నది నలుబది" చివరలో చెప్పినట్లు (39వ శ్లోకము) బంధచింతనలు ఆగనంతవరకు, ముక్తి చింతన ముందు వచ్చి నిలబడునా!

మోక్షము కావాలనుటకూడా ఒక కోరికయే గదా! విషయ జ్ఞానము నశించిన పిమ్మట, ఎంతటి మంచి తలపులైననూ, కోరిక లైననూ, పూర్తిగా నశించుచున్నవి. ఇక అవి మొలకెత్తలేవు.

అయితే ఆ శ్రేష్ఠుడైన ధీరుడు మోక్షమును కోరనివాడైనను, ఆ మోక్షము అతనిని చేరుటకు ఇష్టపడి, తప్పక అతనిని వచ్చి చేరును అని తెల్పి అనుగ్రహించుచున్నారు.

ఒకడు పూర్ణజ్ఞాన స్థితిని పొందిన వెంటనే, అన్ని కళలు, విద్యలు, సంపదలు, అష్టైశ్వర్యములూ, అతను కోరకున్ననూ అవి తామే వచ్చి, ఆ జ్ఞాన సిద్ధుని చేరి తమ యుత్తమస్థితిని గాంచి గర్వపడుచున్నవి. కళల యొక్క గొప్పతనము జ్ఞానిని చేరినప్పుడే పూర్ణత్వమును పొంది ప్రకాశించుచున్నవి.

అట్లు కాకుండ కళలు యితరులకు సొంతమైనచో, అవి ఆకాశములోని కృష్ణపక్షపు చంద్రుని లాగున కాంతి విహీన మగుచున్నవి. పూర్వజ్ఞానము యొక్క ప్రకాశములో మరేదియు తూగలేదు. కనుక నిర్విషయ జ్ఞానమును పొందుటయే లక్ష్యముగా నుంచుకొనవలెనని భావము. అది లభించినచో మోక్షము తానంతట తానే తప్పక సిద్ధించును.

## 13వ పద్య తాత్పర్యము

'ఉన్నాను' అను స్ఫురణ మాత్రముగ ఒకే అంశముతో కూడిన, చైతన్య రూపము ఏది ఒకటి యున్నదో, అదే శక్తి అనబడుచున్నది. ఆ శక్తి యొక్క అంశము చేతనే ఈ ప్రపంచమంతయు ప్రకాశించు చున్నది. అందుచే సర్వ ప్రపంచము శక్తి యొక్క సంకల్పమని చెప్పబడుచున్నది. ఆ శక్తి యొక్క అంశమైన మనస్సు, సకల బంధములను పోగొట్టుకొనుటయే, పొందదగిన నిష్కళ జ్ఞానమగును. అరూపమైన జ్ఞానమే ఆత్మయగును.

వ్యాఖ్య: కేవలము ఉనికియను స్ఫురణ మాత్రముగ వుండుటయే సత్యమైన జ్ఞానమగును. నేను ఇది లేదా నేను అది అనునది కల్పనా జ్ఞానము. ఉనికి స్ఫురించు అంశమే చైతన్య స్వరూపము. సకల ప్రపంచమూ ఉన్నట్లు కనిపించుటయు శక్తి యొక్క సంకల్పము చేతనే. సకలము శక్తి సంకల్పమే అయినప్పుడు మనస్సు కూడా శక్తి యొక్క అంశమే.

విషయములను మరల మరల చింతించి మననము చేయుటవల్ల దానికి మనస్సని పేరు కల్గినది. మనస్సు యొక్క సకల బంధములను నిర్మూలించిన, మిగిలియుండునది సర్వ వ్యాప్తియై, అరూపమైన నిష్కళంక జ్ఞానమగును. పొందవలసిన జ్ఞానము అదియే.

సద్వస్తువగు పరమము, అరూపమై నిష్కళంకముగా నుండుట చేతనే, అంతటా నిండి వ్యాపించియున్నది. రూపమైనచో ఒక స్థానము నందు ఇమిడి యుండును. అన్నిటిని తనలో ఇమిడ్చు

కొనుటయే పూర్ణ వస్తులక్షణము. ఇతరులయందు తాను ఇమిడి యుండుట పూర్ణ వస్తు లక్షణము గాదు. అందువల్లనే దానికి నిరాకారమని పేరు.

మనస్సు యొక్క పట్టు పూర్తిగ తొలగిన స్థితియే నిష్కళ జ్ఞాన మగును. ఉన్నాను అన్న స్ఫురణయే ఆత్మజ్ఞానము. మరొకదాని సహాయము లేక ఏది తానే ఎటువంటి అడ్డంకులు లేక ప్రకాశించు చున్నదో, ఎటువంటి ఉపాధి లక్షణములులేని ఆ స్వయం స్ఫురణయే ఆత్మ స్వరూప లక్షణమగును. అదియే నిష్కళ జ్ఞాన మగును.

పదహారు కళలలో అన్నియు నశించినను, ఉనికి అను స్ఫురణయగు ఒక కళ మాత్రము నశించదు. మిగత పదిహేను కళలు దేహ ప్రపంచములలో ఇమిడిన వగుటచే నశించును. దేహము, దేహముచే చేయబడ్డ చేతలు, వాటి వల్ల ఏర్పడ్డ కార్యములు, వాటి ఫలితముగ కల్గిన శుభాశుభములు, ఇవన్నీ నశించిననూ దానిని చేసినవాని పేరు మాత్రమే నశించుట లేదు. ఎప్పుడో జీవించిన మహాత్ముల పేర్లను మనము ఈనాటికీ చెప్పు కొని స్మరించుకొనుచున్నాము. ఆ స్ఫురణయగు కళయే నశించని అంశమగును.

## 14వ పద్య తాత్పర్యము

అద్వైత స్వరూపముగా, జ్ఞానప్రకాశ మాత్రముగా, చూచే దృశ్యములు పోయి దృశ్యరహితమైనదిగనూ, నేను అను స్ఫురణ

యగు ఒకే అంశముతో కూడినదియూనగు, శూన్యము (నిర్విష యత్వము) ఏదో అదియే పరమ వస్తువును చేర్చగల, తరింప జేయు మార్గమగుటవల్ల, మోక్షమును కలుగ జేయగల విత్తన మగునని (బీజము) చెప్పబడుచున్నది.

(పరోక్ష జ్ఞానము అపరోక్షాను భూతికి బీజము వంటిది)

వ్యాఖ్య: ద్వైతము లేని పూర్ణ స్వరూప మాత్రముగ తోచు నపుడు, తనకు అన్యముగా, చూచుటకు ఏదియును లేదు. అందుచే దృశ్యము ఉండుట లేదు. దృశ్యము లేని చోటు శూన్య మగుచున్నది. అయితే ఈ శూన్యము జడమైనది కాదు. 'నేను' అను స్ఫురణతో కూడినటువంటిదై, అంతయు శూన్యముగా నుండుటచే, ఇది ''మహా శూన్యమని''యు చెప్పబడుచున్నది. శూన్యమే ఆత్మయని భౌద్ధమత సిద్ధాంతము.

దృశ్యము లేక, దృక్కు (చూచువాడు) మాత్రమున్న, ఈ పరిస్థితియే, పర వస్తువుతో చేర్పించగల పరయోగమని ఇక్కడ చెప్పబడినది. జీవుడు తరించు మార్గమును చూపించుటకు యిదియే క్రమమైన పద్ధతి అగుటచే, మోక్షమును కలుగజేయగల విత్తనమని (బీజము) చెప్పబడినది.

విత్తనమును భూమిలో నాటిననే పంట వచ్చును. ఆ విధము గనే మోక్షానందము పండించుటకు కావలసిన విత్తనము శూన్యమే. ఎందువలననగా అన్నిటికినీ అదే విత్తనమగుచున్నది. యావత్ప్ర పంచము కనిపించుటకు మూలముగా నున్నది శూన్యమే. (సశేషం)

# శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు

# శ్రీ రుద్ర రాజ్ పాండే

మల్లాది ఫణిమాల

శ్రీ రుద్ర రాజ్ పాండే గారు నేపాల్‌లో త్రి-చంద్ర కాలేజ్‌కు ప్రిన్సిపాల్‌గా పనిచేసేవారు. పాల్ బ్రంటన్ వారి 'ది సెర్చ్ ఇన్ సీక్రెట్ ఇండియా' అనే పుస్తకాన్ని చదివాక శ్రీ రమణులను చూడాలనే తపన రుద్ర రాజ్ పాండే గారిలో బయలుదేరింది. తొలిసారి శ్రీ రమణులను దర్శించుకున్నప్పుడు వారిలో విశేషమైన ప్రత్యేకత కానీ ఆధ్యాత్మిక లక్షణాలు కానీ ఏ మాత్రము రుద్ర రాజ్ పాండే కాంచలేకపోయారు. ఇది పాండే గారిని ఎంతో ఆశ్చర్య పోయేలా చేసింది. శ్రీరమణులను గురించి తాను చదివి తెలుసుకున్న విషయాలకు వారి తొలి దర్శనం ఎంతో భిన్నంగా ఉందని రుద్ర రాజ్ పాండే గారికి అనిపించింది. శ్రీ రమణాశ్రమం వెళ్లాలి అని సంకల్పించుకోగానే రుద్ర రాజ్ పాండే గారు శ్రీ రమణులను అడగవలసిన ప్రశ్నలన్నింటినీ ఒక కాగితంపై వ్రాసుకుని మరీ శ్రీ రమణాశ్రమానికి వెళ్లారు. అయితే శ్రీ రమణుల సన్నిధిలో కూర్చున్నప్పుడు ఇతర భక్తులందరూ రమణులను అడిగిన వివిధ ప్రశ్నలకు వారు ఇచ్చిన సమాధానాలను విన్నాక పాండే గారు రాసుకున్న ప్రశ్నలు ఏమంత విశేషమైనవి కావని వారికి అర్థమైంది. ఆధ్యాత్మిక సాధన చేసే ప్రతి సాధకుడికి ఇటువంటి ప్రశ్నలు ఎదురవుతూనే ఉంటాయేమో అని రుద్ర రాజ్ గారికి

అనిపించింది. అయితే శ్రీ రమణుల ఉన్నత స్థితి పట్ల వీరికి మనసులో అనుమానాలు కొనసాగుతూనే ఉన్నాయి. వారిని సంపూర్ణంగా రుద్ర రాజ్ పాండే విశ్వసించలేకపోయారు. అందుచేత వారు శ్రీరమణులకు పాదాభివందనం కూడా మనస్ఫూర్తిగా చేయలేకపోయారు.

అదే రోజున తిరువణ్ణామలై వదిలి వెళ్ళవలసిన రోజు కూడా అవ్వడం చేత అరుణాచలేశ్వరుని గుడికి వెళదామని సంకల్పించు కున్న శ్రీ రుద్ర రాజ్ పాండే గుడికి వెళ్లడానికి శ్రీరమణులను అనుమతి కోరారు. అరుణాచలేశ్వరుని ఆలయంలో అన్నీ చక్కగా చూసి అర్థం చేసుకోవడానికి శ్రీ రుద్ర రాజ్ పాండే గారు ఒక గైడ్‌ని కూడా వెంట తీసుకొని వెళ్లారు. ఆలయంలోనికి ప్రవేశించగానే ఆ గైడ్, చీకటిగా ఉన్న ప్రదేశానికి రుద్ర రాజ్‌గారిని తీసుకు వెళ్లాడు. అక్కడికి వెళ్ళగానే 'అరుణాచలా...' అని బిగ్గరగా గైడ్ అరిచినప్పుడు గర్భాలయంలో అరుణాచలేశ్వరుని విగ్రహం వైపుకి రుద్ర రాజ్ గారి దృష్టి మళ్లింది! రుద్ర రాజ్ పాండే గారి జీవితంలో అసలైన మహాద్భుతం ఇక్కడే జరిగింది. అరుణాచలేశ్వరుని శివలింగానికి బదులుగా శ్రీ రమణుల వారిని దర్శించారు రుద్రరాజ్!! ఆలయంలో చిరునవ్వులు చిందిస్తూ అపారమైనటువంటి కృపా నేత్రములు కలిగిన శ్రీ రమణ మహర్షుల వారిని దర్శించినప్పుడు పాండే గారి ఆనందానికి అవధులు లేకపోయాయి. మరింత ఆశ్చర్యాద్భుతాలను కలిగించే విషయం ఏమిటంటే శివలింగానికి బదులుగా మహర్షి ప్రతిరూపం ఒకటి... రెండు... పది చోట్ల మాత్రమే

గాక అరుణాచలేశ్వరుని ఆలయంలో ఎక్కడ చూస్తే అక్కడ చిరు మందహాసాలొలికిస్తున్న శ్రీరమణుల ముఖారవిందాన్ని మాత్రమే రుద్ర రాజ్ గారు చూడగలిగారు. మహర్షికి భిన్నంగా మరేది వారికి కనిపించలేదు. గర్భాలయంలోనికి చూసిన ప్రతిసారి శ్రీ రమణుల వదనాలను తిలకించటానికి రుద్ర రాజ్ పాండే గారికి వేయి కళ్ళు సరిపోలేదు! శ్రీరమణుల దేహంలో ముఖము మాత్రమే వారికి అన్నిచోట్ల కానవచ్చింది. ఆ రోజు శ్రీ అరుణాచలేశ్వరుని ఆలయంలో కలిగిన ఈ ఆధ్యాత్మిక అనుభూతి శ్రీ రుద్ర రాజ్ పాండే గారి జీవితాన్ని మార్చి వేసింది అని చెప్పవచ్చు. ఎక్కడ చూసినా శ్రీ రమణులను తిలకించగలిగిన శ్రీ రుద్రరాజ్ గారి ఆనందము మరియు అంతరంగిక ప్రశాంతత నేత్రాల వెంట అశ్రుధారగా ప్రవహించసాగింది. అడిగితే ఇచ్చేవాడు దైవం. అడగకనే వరాలను కురిపించే మహర్షి కరుణకు, అనుగ్రహానికి పాత్రుడను కాగలిగాను అనే తృప్తి శ్రీ రుద్ర రాజ్ గారిని ఆనంద సముద్రంలో ముంచివేసింది.

శ్రీ రుద్రరాజ్ పాండే అరుణాచలేశ్వరుని ఆలయం నుండి ఆశ్రమానికి బయలుదేరి వెళ్లారు. ఆశ్రమంలో అడుగు పెట్టగానే ఎవరో ఒక స్వామి శ్రీ రమణులతో, "శ్రీ రుద్రరాజ్ పాండే గారు ఇప్పుడే స్టేషన్‌కి బయలుదేరి వెళ్లిపోవాలి" అని చెప్పారు. అది విన్న శ్రీరమణులు, రుద్ర రాజ్ గారి కేసి చూసి ఎంతో వాత్సల్యంగా నవ్వారు. అరుణాచలేశ్వరుని ఆలయంలో నీవు దర్శించుకున్న దానితో తృప్తి చెందావా! అని శ్రీ రమణులు వారిని అడుగుతున్నట్లు

రుద్ర రాజ్ పాండే గారికి అనిపించింది. తృప్తి చెందడమా!! శ్రీ భగవానుల అనుగ్రహ వర్షంలో సంపూర్ణంగా తడిసి వోలలాడుతున్న భావన రుద్రరాజ్ పాండేకు కలిగింది.

ఈ అనుభూతిని ప్రసాదంలా అనుగ్రహించిన శ్రీ రమణుల పట్ల రుద్ర రాజ్ పాండే గారి హృదయంలో అంతులేని కృతజ్ఞతా భావన చోటు చేసుకుంది. శ్రీరమణుల వంటి సద్గురువు న భూతో ... న భవిష్యతి... అనే సత్యాన్ని వారు తొలి దర్శనంలోనే తెలుసు కున్నారు. అంతే కాదు! గురు రమణుల పట్ల వారికి మిక్కిలి అంకితభావం మరియు పరిపూర్ణ శరణాగతి ఏర్పడ్డాయి. రుద్ర రాజ్ పాండే గారి తొలి రమణాశ్రమ యాత్ర ఈ విధంగా ముగిసింది.

శ్రీరమణుల గురించి అనేక గ్రంథాలు కొన్ని సంవత్సరాల పాటు చదివి వారి ఆత్మ విచార మార్గాన్ని క్షుణ్ణంగా అభ్యసించిన భక్తులు రుద్ర రాజ్ పాండే. శ్రీ రమణాశ్రమానికి వారు రెండోసారి వచ్చినప్పుడు వారు తోటి భక్తులతో "మోక్ష ప్రాప్తికి శ్రీ రమణులు ఉపదేశించిన ఆత్మ విచారము ఒక్కటే మార్గము" అని వారు అన్నారు.

శ్రీ రమణుల దర్శనము ఆస్తికులకు మరియు నాస్తికులకు -- ఇద్దరికీ లాభదాయకము అని రుద్ర రాజ్ పాండే అన్నారు. అరుణాచల తేజో రూపమైనటువంటి శ్రీ రమణులను దర్శించిన మాత్రం చేత నాస్తికులలో ఆధ్యాత్మిక పరివర్తన కలుగును. సద్గురువుగా భావించి శ్రీ రమణుల పాదపద్మములను

ఆశ్రయించిన శిష్యులకు, భక్తులకు ఇహము-పరము రెండు సిద్ధిస్తాయి అన్నది సత్యం. గ్రాంట్ డఫ్ అనే శ్రీ రమణ భక్తులు అన్నట్లు, "మానవ జన్మ ఎత్తాక ఎవరైతే శ్రీ రమణాశ్రమం వెళ్లడంలో ఆలస్యం చేస్తారో, అట్టివారు ఉత్తర జన్మలలో వారిని వారే నిందించుకుంటారు."

శ్రీ రమణుల వంటి సద్గురుని ఆశ్రయము లభించటం జన్మ జన్మల భాగ్యము.

**అరుణాచల రమణా నీ**
**దరిజేరిన దాది దేహతాపంబులకై**
**శరణన్న దాన గాదిపు**
**డరుదెంచెను అట్టి తరుణమార్త శరణ్యా ॥**

**హృదయ కమలదళంబులన్ జెదరకుండ**
**నక్షరస్వరూపుండవై యలరు నిన్ను**
**గర్మవాసనమసక చేఁ గాంచ లేక**
**హస్త లిఖితాక్షరము గోర నగునె రమణ॥**

-- శ్రీమతి సూరి నాగమ్మగారు

## Fear of Death

Talk 137 B

Dr K Subrahmanian

Many stories tell us that if we think of God at the time of our leaving this world, we will go to heaven. When we read about this, we think that it must be very easy. In fact, it isn't easy at all because at the moment of death, we're overcome by fear, and fear makes us forget about the Lord. As we all know, people can overcome fears of various kinds, but very few people can overcome the fear of death. The only certainty about life is that there is death; all other things are uncertain. The moment a man is born, we are certain that he will die one day, yet we are unable to give up the fear of death because it means giving up the known. There are, however, some individuals who have conquered the fear of death.

I have told you the extraordinary story of Parikshit many times, and how the *rishi's* son cursed him for putting a dead snake around his father's neck as he was meditating. When Parikshit heard that he was to die in seven days, he thought of contemplating on the Lord. He had this thought because of the grace of Krishna. Suka Muni arrived, again by the grace of the Lord, and narrated the *Bhagavata* to Parikshit. The king listened to the story of the *avatars* of the Lord, especially, the Krishna *avatar*. Just because he listened to the *Bhagavata* did not mean that he would not

die. He did die, but the way in which he died was remarkable. Unless we think of God all our life, it would be difficult for us to think of him in our last moments on earth. What we think about in the last minute depends on what we have been thinking about throughout our life. And so, to think of God in the last minute depends much on how much we think of him during the course of our life.

We sometimes wonder why there should be untimely deaths, or why people should suffer. We can only ask these questions, but we won't get an answer. This seems to be the *niyati* or the rule. Krishna says in the *Gita*:

*vasamsi jirNani yatha vihaya*
*navani grihNati naroparani*
*tatha shariraNi vihaya jirNanya*
*nyani samyati navani dehi*

He says that just as we throw away old clothes and put on new ones, so too, after the body has been used over and over again, it throws away the old body and gets a new one. Such explanations give us intellectual or mental satisfaction. It is very difficult for all of us to face death. Only those who have firm faith in God can remain unperturbed by death. Krishna says throughout the *Gita* that this is something we have to live with; we cannot escape from it.

Parikshit did not escape death; he wanted to face it in the right way. To him, it was a natural thing to have faith in God, for he felt the universe is run by him. Parikshit knew that death was inescapable because it is the final thing.

*ahany ahani Bhutani*
*gacchantiha yamalayam*
*sesah sthavaram icchanti*
*kim ascaryam atah param*

One of the questions put by a *yaksha* to Yudhishthira was, “Can you tell me what the most astonishing thing in this world is?” Yudhishthira said, “Every day, we see so many birds, animals and men going to the house of Yama. However, the remaining people (*sesah*) would like to think that they will remain here forever. Nobody thinks that they will die soon. Can there be anything more wonderful than this? They think they will live for a longer period. They would like to remain forever in this world.”

